నేను స్కూటరు స్టాండ్ వేస్తుంటే పిల్లలిద్దరూ వచ్చారు.
"డాడీ! నువ్వు రేపెలాగైనా టి.వి. తేవాలి" అంది జ్యోతి.
"మనింట్లో టి.వి. లేనందుకు స్కూల్లో మాకు అవమానంగా ఉంటోంది డాడీ" అన్నాడు రవి.

నేను వాళ్ళ మాటలు వినీ విననట్టుగా ఇంట్లోకి నడవసాగాను. రోజూ ఆఫీసు నుంచి వచ్చేసరికి దేవతలా తయారై వాకిట్లో నిల్చునే లలిత, ఈ రోజు స్కూటర్ శబ్దానికి కూడా బయటకు రాకపోడం నాకు ఆశ్చర్యాన్ని కలిగించింది.

నేను డ్రెస్ మార్చుకుని లుంగీ కట్టుకువస్తుంటే నాతోపాటు ఇంట్లోకి వచ్చిన పిల్లలు మళ్ళీ గోల చేయసాగారు.

నేను వాళ్ళకేమీ సమాధానం చెప్పకుండా బాత్‌రూమ్‌కు వెళ్ళి కాళ్ళూ ముఖం కడుక్కొని వచ్చాను. టవల్‌తో ముఖం తుడుచుకుంటుంటే జ్యోతి మళ్ళీ దండకం మొదలుపెట్టింది.

"ఇంతకూ మమ్మీ ఎక్కడికెళ్ళిందో చెప్తారా కొంచెం..." చిరాగ్గా అరిచాను ఇద్దర్నీ. ఇద్దరూ నా కోపానికి ఒక్క క్షణం బిత్తరపోయారు. ముందుగా జ్యోతి తేరుకుని చెప్పింది.

"మధ్యాహ్నం మేము పార్వతమ్మ వాళ్ళింటికి టీవీకెళ్తే వాళ్ళప్పుడే అన్నం తింటున్నారు. మమ్మల్ని చూసి 'వేళా పాళా లేకుండా టి.వి.కొస్తారు. అన్ని డబ్బులున్నా వీళ్ళ నాన్న టి.వి. కొనాలంటే చస్తాడు. ఏమైనా అంటే చదువు పాడైపోతుందంటాడు. అంతా డబ్బులు మిగిల్చే ఉపాయాలు' అని వాళ్ళాయన చెవిలో గొణిగింది"

మిగతా భాగాన్ని రవి అందుకున్నాడు "మేమేమో ఆ మాటలను అమ్మకు చెప్పాము. మమ్మీ మిమ్మల్ని కొంచెం సేపు తిట్టి, కొంచెం సేపు ఏడ్చి బెడ్‌రూమ్‌లో పడుకుంది."

నేను పిల్లలతో హోమ్ వర్క్ చేయించాను. అన్నం వండి పిల్లలిద్దరికీ తినిపించి, వాళ్లను పడుకోబెట్టాను. లలితను ఎంత బ్రతిమాలినా తినకపోవడంతో, నేనూ ఏమీ తినకుండా చిన్నగా లలిత పక్కన చేరాను.

"లలితా..." అన్నాను ఆమె మీద చేయి వేస్తూ లాలనగా.

లలిత నా చెయ్యి పక్కకు తోసి "చెప్పాను కదా! టివి తెచ్చేవరకూ అన్నీ బందేనని..." అంది.

"నీకెన్ని సార్లు చెప్పాను లలితా! టీవీలో ఇప్పుడొచ్చే ఛానల్లు చూస్తుంటే ఎన్ని నష్టాలో.. టి.వి చూసి చూసి మా ఆఫీసులో రాజేశ్వరి పరిస్థితి ఎలా అయిందో చూడు!" అన్నాను నేను.


"రాజేశ్వరి ఎవరు!" పర స్త్రీ పేరు వినిపించేసరికి లలిత గొంతులో కోపం స్థానంలో ఇంట్రస్ట్ కనిపించింది.

నేను ఉత్సాహంగా రాజేశ్వరి కథ చెప్పడం ప్రారంభించాను.

(నిద్ర కళ్ళ రాజేశ్వరి కథ)

రాజేశ్వరి మా అఫీసులో స్టెనోగా పని చేస్తోంది. ఆమె అందంగా, సౌష్టవంగా, చలాకీతనంతో ఎప్పుడూ నవ్వుతూ ఉండేది. రాజేశ్వరి అందం చూసి ఆమె భర్త పైసా కట్నం తీసుకోకుండా పెళ్ళి చేసుకున్నాడు. వాళ్ళిద్దరూ చిలకాగోరింకల్లా కాపురం చేసుకుంటుంటే దురదృష్ట దేవత ఓర్వలేక, ఓ దుర్ముహూర్తాన వాళ్ళింటికి ఛానెళ్ళ భూతం దూరిన ఇడియట్ బాక్స్‌ను పంపింది.

టివి వచ్చాక రాజేశ్వరి జీవితం పూర్తిగా అస్తవ్యస్తమైంది. టివిలో వచ్చే తెలుగు ఛానళ్ళు అమితాసక్తిగా చూస్తూ తాను ఏమి, ఎంత, ఎలా, ఎప్పుడు, ఎందుకు తింటున్నానో తెలికుండా తినీ తినీ లావెక్కింది. ఇది రాజేశ్వరికి ఏమీ అనిపించ



లేదేమో కానీ ఆమె భర్త మాత్రం అనీజీగా ఫీల య్యాడు. అంతకముందు రాజేశ్వరిని రోజూ స్కూటర్‌మీద జాగ్రత్తగా ఆఫీసు దగ్గర డ్రాప్ చేసి, తిరిగి ఆఫీసు వదిలాక అంతే జాగ్రత్తగా ఇంటికి తీసికెళ్ళేవాడు. ఇప్పుడు ఆమె లావెక్కిం దని ఏవేవో కుంటి సాకులు చెప్పి రోజూ ఆమెను ఆఫీసుకు, ఇంటికి బస్సుల్లోనే తోల్తున్నాడు. అంతేకాదు ఫంక్షన్స్‌కు కూడా రాజేశ్వరితో కలిసి వెళ్ళడం తగ్గించాడు.

రాజేశ్వరి బస్సుల్లో ఎప్పుడూ తూలుతుం డేంది. ఆమె ఎంత ఒళ్ళు తెలీకుండా ఉండే దంటే, ఎవరిమీద ఒరిగితే వాళ్ళ ఒళ్ళో ఆడా, మగా తేడా లేకుండా నిద్రపోయేది. అందుకే బస్సులో ఆమె ప్రక్కన కూర్చోవడానికికానీ నిల బడడానికికానీ పద్దెనిమిదేళ్ళ కుర్రాడినుండి ఎనభై ఒక్క సంవత్సరాల ముసలోడి వరకూ అందరూ ఉబలాటపడతారు.

రాజేశ్వరికి వీటన్నిటికన్నా పెద్ద సమస్య మా జి.ఎమ్. వలవ వచ్చింది. ఆమె నిద్ర కళ్ళు చూసి మా మేనేజర్ కూడా అపార్థం చేసుకున్నాడు.

రేపు ఖచ్చితంగా టివి తేవాలి" అంది లలిత. రాజే శ్వరి కథ ఆమెలో ఏ మాత్రం చలనం కలిగించ లేదు.

"టివి వల్ల మా ఆఫీసులో ఇద్దరు మిత్రులు ఏ విధంగా శత్రువులు అయ్యారన్నది చెప్తే నువ్వీక జన్మలో టివి తెమ్మనవు" అన్నాను నేను ధీమాగా.

"ఆహా...!" అంతి లలిత ఆశ్చర్యం నటిస్తూ... నేను అదే అదనుగా కథ చెప్పడం ప్రారంభిం చాను.

## ఇద్దరు మిత్రుల కథ

మా ఆఫీసులో శ్రీకాంత్, ఆనంద్ అని ఇద్దరు క్లర్కులు ఉన్నారు. ఆఫీసులో వాళ్ళిద్దరూ బాగా క్లోజ్‌గా ఉండేవాళ్ళు. వాళ్ళ ఫ్యామిలీలు కూడా బాగా క్లోజ్‌గా ఉండేవి. ప్రతి ఆదివారం వాళ్ళి ద్దరూ అందరిలా ఎవరి ఇంట్లో వాళ్ళు గడపరు. ఇద్దరి ఫ్యామిలీలు కలిసి వీళ్ళింట్లో కానీ, వాళ్ళింట్లో కానీ ఒకే ఇంట్లో గడుపుతారు.

ఇదంతా శ్రీకాంత్ ఇంట్లోని బాక్స్‌లో ఛానెళ్ళ

నన్ను చీవాట్లు పెట్టిన కథ చెప్పమంటావా..." అన్నాను. 'నా కథ' అనేసరికి లలితలో కొంచెం ఉత్సాహం కనిపించింది.

## పిచ్చెక్కిన మేనేజరు కథ

అందరిలా కాకుండా టీ. వీ. లో వివిధ ఛానళ్ళు మా మేనేజరుకు కొత్త రకం పిచ్చి ఎక్కించాయి. టీ. వీ. లో వచ్చే తెలుగు ఛానళ్ళు ఎక్కువయ్యాక మా మేనేజర్ గడియారంలోని 24 గంటలనూ వివిధ టీ. వీ. కార్యక్రమ రూపం లోకి అనువాదం చేయడం ప్రారంభించాడు. "తొమ్మిది గంటల కల్లా కరెక్టుగా ఆఫీసుకు రావాలి" అనడానికి —"మీరు ప్రతి రోజూ 'జె' టీ. వీ. లో గోళ్ళు —జాగ్రత్తలు కార్యక్రమం ప్రారంభం అయ్యే సమయానికల్లా ఆఫీసులో ఉండాలి" అంటాడు.

ఆఫీసులో మిగతా అందరి ఇళ్ళలో టీ. వీ. ఉండడం వలన వాళ్ళకు మా మేనేజర్ టీ. వీ. పరి భాష అర్థమయ్యేది కానీ నాకు మాత్రం ఏమీ అర్థ మయ్యేది కాదు. విధిలేక ఆయన చెప్పిన ప్రతి

# ఛానెల్ పంచతంత్రం

— నాగరమేష్

ఓరోజు మేనేజర్ రాజేశ్వరికి లెటర్ డిక్టేట్ చేస్తు న్నాడు. లెటర్ చివరిలో "ఐ థాంక్‌యూ" అన్నాడు. రాజేశ్వరికి అది సరిగ్గా వినపడలేదు.

"వాట్ ! సర్..." అంది అరిగిపోయిన గొంతు ఉరఫ్ రహస్య స్వరంతో

"ఐ లవ్‌యూ!!" అన్నాడు ఈసారి ఆమె చేతిని బలవంతంగా తన చేతుల్లోకి తీసుకుని నొక్కుతూ.

రాజేశ్వరి అయోమయస్థితి నుండి తేరుకోవ డానికి క్షణం కూడా పట్టలేదు. మేనేజర్ చేయి విది లించి, ఆ చేత్తోనే ఆయన చెంప వాయించడాని కైతే అరక్షణం పట్టలేదు.

ఈ అవమానం జరిగాక మేనేజర్ రాజేశ్వరిని ఉద్యోగం నుంచి తొలగించడానికి యుద్ధ ప్రాతిప దికన ప్రయత్నాలు ప్రారంభించాడు. అయితే అదృష్టవశాత్తూ రాజేశ్వరి ఉద్యోగం పోగొట్టుకునే తప్పులేం చేయలేదు. మేనేజర్ మాత్రం అవకా శం దొరికినప్పుడల్లా రాజేశ్వరిని కసితీరా చీవాట్లే స్తున్నాడు. కానీ ఇంత విషమ పరిస్థితిని తెచ్చిపె ట్టిన టివి ఛానళ్ళ వీక్షణా కార్యక్రమాన్ని మాత్రం రాజేశ్వరి వదిలిపెట్టలేదు. నిద్రకళ్ళతో, రోజుకో గొడవ తెచ్చుకోవడం మానలేదు.

* * *

"నేనేం రాజేశ్వరిలా ఉద్యోగస్తురాల్ని కాదుగా... నా కేం ఫర్వాలేదులే! మీరు మాత్రం

ప్రవాహం రాక ముందు సంగతి —వాళ్ళ టి. వి. ని ఛానెళ్ళ భూతం ఆవరించాక శ్రీకాంత్ ఫ్యామిలీ వాలకం పూర్తిగా మారిపోయింది. ఆనంద్ ఇంటికి శ్రీకాంత్ ఫ్యామిలి రావడం ఆగి పోయింది. అనంద్ మాత్రం కుటుంబంతో సహా ప్రతి ఆదివారం శ్రీకాంత్ ఇంటికెళ్ళేవాడు. తామేదో గతిలేక వాళ్ళింటికి పోతున్నట్లు శ్రీకాంత్ ఫ్యామిలీ బిహేవ్ చేస్తుందని ఆనంద్‌కు అనుమానం వచ్చింది. ఆనంద్‌కు అనుమానం వచ్చేంత బలమైన సంఘటనలు జరిగాయి కూడా !

ఇలాంటి సంఘటనలు వరుసగా నాలుగైదు జరిగేసరికి ఆనంద్, శ్రీకాంత్ ఇంటికి వెళ్ళడం మానేశాడు. అంతేకాదు. తనూ పోటీగా టీ. వీ. తెచ్చుకున్నాడు. ఆ తర్వాత కమ్యూనికేషన్ గ్యాప్ రెండు కుటుంబాల మధ్య నుండి ఆఫీ సులో కూడా ఇద్దరికీ వ్యాపించి, వాళ్ళిద్దరూ మాట్లాడుకోవడం మానేశారు. అలా వాళ్ళకు తెలియకుండానే టీ. వీ. వల్ల శత్రువులయ్యారు.

* * *

"మీకు టి. వి. అంటే ఇంట్రెస్టు లేదు కాబట్టి ఇంటికొచ్చిన అతిథుల్ని మీరు బాగానే రిసీవ్ చేసుకుంటారు. కానీ ఇంకేం మాట్లాడకుండా రేపు టీ. వీ. తెండి!" అంది లలిత.

"ఈ కథా నీలో మార్పు కలిగించలేదా ! హతోస్మి !! టీ. వీ. వల్ల పిచ్చెక్కిన మా ఆఫీసరు

దానికీ గంగిరెద్దులా తలూపేవాణ్ణి.

ఒక రోజు సంతకం చేయించడానికి ఆయన దగ్గరికి ఫైల్ తీసుకెళ్ళాను. ఆయన అప్పుడు బిజీగా ఉండడం వలన నన్ను 'వై' టీ. వీ. లో 'గాజుల గలగలలు' సీరియల్ ప్రారంభమయిన ప్పుడు రమ్మని చెప్పాడు. నేను మామూలుగానే నీరసంగా తల ఊపి బయటికొచ్చాను. కానీ నాకు మాత్రం ఆ సీరియల్ ఏ టైమ్‌లో వస్తుందో తెలీదు. ఆనంద్‌ను అడిగితే ఆ సీరియల్ రాత్రి పది గంటలకు వస్తుందని చెప్పాడు. ఆయన ఆ టైమ్‌లో రమ్మనడం నన్ను ఆశ్చర్యపరిచినా అంత వరకూ తీరిక లేదేమోనని సమాధానపరచు కున్నాను.

చెప్పినట్లుగానే రాత్రి పది గంటలకు మేనేజర్ ఇంటికి వెళ్ళాను. ఇంటి తలుపులు మూసి ఉండ డంతో కాలింగ్ బెల్ పదిసార్లు నొక్కి, పదకొండో సారి నొక్కబోయేసరికి తలుపులు దభేలున తెర చుకున్నాయి. నేను ముందుకు తూలిపడబోయి నిగ్రహించుకుని చూసేసరికి ఎదురుగా ఉగ్ర రూపంతో మేనేజర్ నిలబడి ఉన్నాడు.

"సార్... మీరు ఈ 'ఫైల్' సంతకం కోసం 'గాజుల గలగలలు' సీరియల్ టైమ్‌లో రమ్మని చెప్పారు. అందుకని... ఇప్పుడు ... వ... చ్చా... ను...!" అన్నాను. ఆయన ముఖం చూసి భయంగా గుటకలు మింగుతూ "ఏమిటీ... ఇప్పు డొచ్చే సీరియల్ 'గాజుల గలగలలా'... మరీ

లాయర్ : యువరానర్! నా క్లయింట్ ఆ ఇంట్లోకి ప్రవేశించలేదు. తెరిచి ఉన్న కిటికీలోంచి అతని చేయి మాత్రమే లోపలికి దూరింది. చేయి చేసిన నేరానికి నా క్లయింట్‌ను శిక్షించడం న్యాయంకాదు.

జడ్జి : (నవ్వుతూ) మీ వాదన చాలా బాగుంది. అయితే ముద్దాయి చేతికి ఏడాది కఠినశిక్ష విధిస్తున్నాను. ఈ చేయిని మాత్రమే జైలుకు పంపే ఏర్పాటు చేయండి.

— సి. శ్యామల, ధర్మవరం



ఇంత నాలెడ్జ్ లేకుండా ఎలా బ్రతుకుతున్నారయ్యా ? టీ. వీ.లో ఏ సీరియల్ ఎప్పుడొస్తుందో కూడా తెలీకుండా ఎలా బాగుపడతారు.... వెళ్ళు... ! నీ ఫైలు మీద ఇక జన్మలో సంతకం పెట్టను!" అన్నాడు కోపంగా.

"క్షమించండి సార్ ! ఆనంద్ ఆ సీరియల్ టైమ్ ఇదేనని చెప్తే..." అంటూ నేను బ్రతిమాలబోయాను."

"నన్ను తిట్టినా సహిస్తాను కానీ, టీ. వీ. కార్యక్రమాల టైమ్ కూడా తెలీని అజ్ఞానులను, సీరియల్ చూస్తుంటే మధ్యలో వచ్చి డిస్టర్బ్ చేసే నీలాంటి సన్నాసులను అసలు క్షమించను. ఇంకేం మాట్లాడొద్దు... గెటౌట్!" అంటూ ముఖం మీదే తలుపేశాడు.

మరుసటి రోజు ఆనంద్ చెప్పాడు. "సారీ బ్రదర్ ! నిన్న నువ్వడిగిన సీరియల్ నిన్నట్నుంచే సాయంత్రం ఐదు గంటలకు మార్చారట !" అని.

"చావు కబురు చల్లగా చెప్పావే!" అని నేను విరక్తిగా నవ్వుకున్నాను.

* * *

లలిత 'ఎప్పుడూ మాట్లాడదామా' అన్నట్లు ఉందేమో నేను కథ ముగించేసరికి గబగబా చెప్పింది.

"మరి ... మీ మేనేజర్‌తో తిట్లు తినకుండా ఉండాలంటే టీ. వీ. తీసుకురాక తప్పదని, మీ నోటితో మీరే చెప్తున్నారు కదండీ!"

టీ. వీ. వల్ల మా మేనేజర్‌కు ప్రోగ్రామ్ టైమ్‌ల పిచ్చిపట్టిందని చెప్పడానికి నేనీ కథ వినిపిస్తే లలిత దాన్ని నా మీదకే రివర్స్ చేసేసరికి అదిరిపడ్డాను.

"టి. వి. అర్ధరాత్రి వరకూ చూసి ఆఫీసులో నిద్రపోవడం వలన ఉద్యోగం పోగొట్టుకున్న శంకరశాస్త్రి కథ చెప్పమంటావా..." అన్నాను నీరసంగా.

ఉద్యోగం పోవడం అనేసరికి లలిత ముఖంలో కొంచెం భయం కనిపించింది. దాంతో 'శంకరశాస్త్రి' మీద ఆశలు పెట్టుకుని కథ చెప్పడం ప్రారంభించాను.

* * *

## కుంభకర్ణుడైన శంకరశాస్త్రి కథ

మా ఆఫీసులో హెడ్ క్లర్క్ శంకరశాస్త్రి పచ్చి సాంప్రదాయవాది. రోజూ తెల్లవారుజామునే లేచి, స్నానం చేసి, సూర్యనమస్కారాలు చేసి, ఇష్టదైవ ప్రార్థన చేయందే ఆయన పచ్చిమంచి నీళ్ళు కూడా ముట్టడు. ఎప్పుడూ పురాణాలు, ఉపనిషత్తులు నెమరేస్తుంటాడు. ఎవరయినా మన ఆచారాలను కాని సంప్రదాయాలను కానీ విమర్శించారంటే చాలు.. మన సంస్కృతి గొప్పతనం గురించి, మన ఆచారాల్లో ఉన్న సైన్స్ గురించి ఓ పెద్ద లెక్చరిచ్చేవాడు. టైముకు ఆఫీసుకు రావడం, ఏరోజుపని ఆరోజు పర్‌ఫెక్టుగా పూర్తిచేయడం ఆయన ప్రత్యేకతలు. మా ఆఫీసులో క్రమశిక్షణ అంటే గుర్తుకు వచ్చేది శంకరశాస్త్రే.

అంతటి శంకరశాస్త్రి కూడా శాటిలైట్ చానళ్ళ ప్రవాహం వచ్చాక పూర్తిగా మారిపోయాడు. రోజూ రెండు గంటల వరకు రాత్రిపూట టీవీ చూడడం వలన ఉదయం నిద్రలేచేసరికి ఎండపడేది. ఎంత తొందరగా తయారైనా ఆఫీసుకు వచ్చేసరికి కనీసం ఐదు నిమిషాలన్నా ఆలస్యమయ్యేది. అక్కడికీ ఆయన తన సూర్యనమస్కారాలు, దైవప్రార్థనలూ, ఇతర సాంప్రదాయ వ్యవహారాలన్నీ వదిలిపెట్టినా కూడా ఆఫీసుకు సమయానికి రాలేకపోయాడు.

శంకరశాస్త్రి ఉద్యోగానికి ముప్పు తెచ్చింది. ఆయన ఆఫీసుకు ఆలస్యంగా రావడం కాదు. రాత్రి టీవీ చూస్తూ జాగరణ చేయడం వలన ఆఫీసులో నిద్రపోయేవాడు. అదే అతని ఉద్యోగం ఊడిన కారణం.

శంకరశాస్త్రి నిద్రచూసి మొదట్లో మా మేనేజర్ మందలించేవాడు కానీ, తర్వాత ఆయనకు కూడా టీవీ పిచ్చిపట్టడం వలన అలా మందలించడానికి శంకరశాస్త్రి అవకాశమిచ్చేవాడు కాదు. ఎలాగంటే శంకరశాస్త్రి ఆఫీసులో నిద్రపోతుంటే మా మేనేజర్ వచ్చి కష్టపడి ఆయనను నిద్రలేవుతాడు.

"ఏమిటండీ! నిద్రపోతున్నారు... గవర్నమెంటు ఆఫీసుల్లో ఉద్యోగులు రోజంతా ఫుల్‌గా నిద్రపోవాలని ప్రభుత్వం నుండి జీవో వస్తేకాని మీరిలా నిద్రపోవడానికి వీల్లేదు!" అంటాడు మా మేనేజర్ అప్పుడు శంకరశాస్త్రి తన ఎదుటి కుర్చీలో మేనేజర్‌ను సాదరంగా కూర్చోబెట్టి టీవీ ముచ్చట్లు ప్రారంభిస్తాడు.

"ఓ టీవీలో అర్ధరాత్రి 12 గంటల 3 నిమిషాలకు 'నీ అంతుచూస్తా!' అని హర్రర్ సీరియల్ వస్తుందే.... అది చాలా బాగుంది కదాసార్!" అంటాడు శంకరశాస్త్రి.

"ఔనయ్యా! సరైన సమయంలోనే వేస్తున్నాడు. పొద్దునే వేస్తే దాన్ని చూసి ఎవరూ భయపడం. హర్రర్ సీరియల్ భయపడకుండా చూస్తే థ్రిల్లేముంటుంది!" అంటాడు మేనేజర్.

తర్వాత మా మేనేజర్ గారికి వెధవ అనుమానమొకటి వస్తుంది.

"కానీ, క్యూ టీవీలో మధ్యాహ్నం కుంభకర్ణ సూత్రాలు' అని నిద్రపోవడానికి మెళకువలు చెప్పే కార్యక్రమం వస్తుందే.. అది నిజానికి రాత్రి సమయంలో కదా రావాల్సింది!"

"అది ఆ సమయంలో రావడం గవర్నమెంటు ఎంప్లాయిస్‌కు చాలా ఉపయోగం సార్!" అంటూడు శంకరశాస్త్రి మనసులో తనను తనే ఊహించకుంటూ.

ఏ విధంగా ఉపయోగమో మేనేజర్‌కు అర్థం కాకపోయినా అది శంకరశాస్త్రిని అడిగితే "అదీ తెలీదా సార్!" అంటాడేమోనని "ఔను! నిజమే... నిజమే!" అంటాడు.

ఆ విధంగా ఆరోజంతా మేనేజర్‌ను కదలనీయకుండా ముచ్చట్లలోనే ముంచేస్తాడు శంకరశాస్త్రి. అలా కనీసం పదిసార్లయినా చేసి ఉంటాడు. శంకరశాస్త్రి చేత పనిచేయించబోతే తనపని చెడిపోయేట్లు ఉందని మేనేజర్ ఆయన జోలికి వెళ్ళడం మానేశాడు.

ఈ పరిస్థితి ఇలానే సాగిపోతుంటే శంకరశాస్త్రి కథ నేటి గవర్నమెంటు ఉద్యోగి కథలాగే ఉండేది. కాని ఒకరోజు ముందు సూచనలేవీ లేకుండా మా ఆఫీసుకు తనిఖీ అధికారులు వచ్చారు. వాళ్ళను చూసి అప్పటి వరకూ గుంపుగా చేరి ముచ్చట్లు చేస్తున్న మేమందరం, ఎవరిసీట్లలో వాళ్ళు కూర్చుని ఫైళ్లు చూసుకుంటున్నట్టు నటించసాగాం. అందరం కలిసి శంకరశాస్త్రిని నిద్రలేపడం మాత్రం మరచిపోయాము.

ఇన్‌స్పెక్షన్ అధికారులు ముగ్గురూ మావైపు చూస్తూ శంకరశాస్త్రి టేబుల్ దగ్గరికి పోయారు. ఆ టేబుల్‌మీద గుట్టలాగా పేర్చి ఉండడంతో వాళ్ళకు, వాటి మధ్య నిద్రపోతున్న శంకరశాస్త్రి కనిపించలేదు.

అధికారుల్లో ఒకరు "ఈ సీటులోని మనిషి ఎక్కడి కెళ్ళాడు!" అన్నాడు ఫైళ్ళ మీద చేయి వేస్తూ ఆయన చేయి తాకిడికి ఫైళ్ళన్నీ పడిపోయాయి. వాటి మధ్యలోంచి శంకరశాస్త్రి తల బయటికి వచ్చేసరికి ఆ అధికారి భయపడి కొద్దిగా వెనక్కి జరిగాడు.

శంకరశాస్త్రి విసుగ్గా లేచి "ఎవరయ్యా! బంగారం లాంటి నిద్రచెడగొడ్తున్నారు...." అంటూ తన మీద పడ్డ ఫైళ్ళన్నీ తొలగించుకుని మళ్ళీ నిద్రపోసాగాడు.

బయటికొచ్చింది మనిషి తాలూకూ తల అని నిర్ధారణ అయ్యాక ఆ అధికారి ఈ సారి కొద్దిగా ధైర్యంగా శంకరశాస్త్రిని నిద్రలేపి "ఇంతకూ మీరు ఈ ఆఫీసులో హెడ్‌క్లర్క్‌గా పనిచేసే వారేనా" అన్నాడు.

"అవునండీ! ఆ విషయం నన్ను నిద్రలేపి అడగాలా... " అంటూ మళ్ళీ టేబుల్ మీద వాలిపోయి నిద్రపోసాగాడు.

"మీరు ఆఫీసుకు వచ్చేది పని చేయడానికా, లేక నిద్రపోవడానికా..." అన్నాడు ఆ అధికారి శంకరశాస్త్రిని మళ్ళీ కష్టపడి నిద్రలేపి.

"గవర్నమెంటు ఆఫీసులంటే స్లీపింగ్ హౌసెస్ లయ్యా బాబూ! ఇందాకట్నుంచీ చంపుకు తింటున్నారు" చిరాగ్గా అని మళ్ళీ నిద్రకు ఉపక్రమించాడు శంకరశాస్త్రి.

ఇలా లాభం లేదనుకొని ఇద్దరు అధికారులు శంకరశాస్త్రిని లేపి నిలబెడితే, మూడవ అధికారి నీళ్ళు తెచ్చి శంకరశాస్త్రి ముఖం మీద చల్లాడు.

"మిమ్మల్ని సస్పెండ్ చేస్తున్నాము. మీరిక ఇంటి దగ్గర ఎలాంటి అభ్యంతరాలు లేకుండా హాయిగా నిద్రపోవచ్చు" అన్నాడు నీళ్ళు చల్లిన అధికారి.

నీళ్ళు సగం మత్తును వదిలిస్తే, ఆ అధికారి మాటలు శాస్త్రి గారికి పూర్తి మత్తును వదిలించాయి.

★ ★ ★

"సరేలెండి ! మీ రేమీ టీవీ చూడరు కదా ... ! ... మీకు శంకరశాస్త్రి కష్టమేమీరాదు కానీ, ఇక కథలు ఆపి రేపు టి. వి. తీసుకురండి" అంది లలిత.

"ఇంకొక్క కథ చెప్తాను. ఇదే అసలు కథ ! ఇది నీలో మార్పు కలిగించకపోతే చచ్చినట్లు టీ. వి. తెస్తాలే !!" అన్నాను నేను బ్రతిమాలే ధోరణిలో.

చివరి కథ అనడంతో లలిత ఒప్పుకుంది. నేను మనసులో దేవుణ్ణి ప్రార్థిస్తూ కథ చెప్పడం ప్రారంభించాను.

### ఓ ఇంటి కథ...

నా చిన్నప్పటి మిత్రుడు శేఖర్ మొన్న బస్టాండ్‌లో కలిశాడు. మాటల సందర్భంలో నేను టి.వి కొనాలనుకుంటున్నానని చెప్పాను. వాడు కొంచెంసేపు నా వైపు జాలిగా చూసి "ఒరేయ్ ! టి.వి. వల్ల మా సంసారం ఎలా పాడైందీ చెప్తే నువ్వీక జన్మలో టి.వి. కొనవురా...!" అన్నాడు...

"ఏమిటో... అంత ట్రాజెడీ కథ !" అన్నాన్నేను నవ్వుతూ.

"ట్రాజెడీనో, కామెడీనో కథ విన్నాక నువ్వే చెప్పు !" అని టి.వి. లో వచ్చే వివిధ ఛానళ్ళ వలన తన సంసారం ఎలా పాడైందీ వివరించాడు. వాడి కుటుంబం కథే నే నిప్పుడు చెప్పున్నాను.

శేఖర్ స్టేట్ బ్యాంక్‌లో క్లర్క్‌గా పని చేస్తున్నాడు. వాడి భార్య రాధిక చాలా అణుకువగా ఉంటుంది. వాళ్ళిద్దరూ ఇద్దరు పిల్లలతో "మేమిద్దరం —మాకిద్దరూ" టైపులో ఆనందంగా జీవించే వారు. రోజూ ఉదయాన్నే శేఖర్ నిద్రలేచేసరికి రాధిక కాఫీ కప్పు అందించేది. శేఖర్ కూడా తన పనులన్నీ త్వరగా పూర్తి చేసుకుని రాధికకు వంట పనిలో సహాయపడేవాడు. ఇద్దరూ కలిసి పిల్లలను స్కూల్ డ్రస్సుల్లో నీట్‌గా తయారు చేసేవారు. శేఖర్ ఆఫీసుకు పోతూ పిల్లలను స్కూటర్ మీద స్కూలు దగ్గర డ్రాప్ చేసేవాడు.

సాయంత్రం ఆఫీసు నుండి వస్తూ పిల్లలను ఇంటికి తీసుకువచ్చేవాడు. భర్యాభర్తలిద్దరూ కలిసి పిల్లల హోమ్ వర్క్‌లు పూర్తి చేయించి పాఠాలు చదివించేవారు. తరువాత పిల్లలతో కలిసి ఏదో ఒక గేమ్ ఆడేవాళ్ళు. మసగ్గా చీకటిపడ్డాక చల్ల గాలికి బీచ్‌కో, పార్క్‌కో వెళ్ళేవాళ్ళు అందరూ. ఇదంతా మామూలుగానే వాళ్ళ టి.వి. శరీరంలో ఛానళ్ళ భూతం ప్రవేశించక ముందు పరిస్థితి. టీవీలో ఛానళ్ళ సంఖ్య పెరిగే కొద్దీ వాళ్ళ సంసారంలో సమస్యలూ ఎక్కువ కాసాగాయి.

వాళ్ళ మొదటి సమస్య భార్యా భర్తల మధ్య కమ్యూనికేషన్ గ్యాప్.

ఆ విధంగా వాళ్ళ మూడు ముళ్ళ బంధంతో ఒక ముడి సడలింది.

వాళ్ళ రెండవ సమస్య పిల్లల దగ్గర్నుంచి మొదలైంది. ఛానెళ్ళ భూతం ఆవరించక ముందు ఇద్దరూ కలిసి పిల్లలతో హోమ్ వర్క్ చేయించేవారు. శేఖర్‌కూ, రాధికకూ మధ్య చీటికీ మాటికీ కీచులాటలు మొదలయ్యేసరికి పిల్లలు ఆ అవకాశాన్ని బాగా ఉపయోగించుకున్నారు.

రాధిక హోమ్ వర్క్ చేయమని వాళ్లను కోప్పడితే పిల్లలిద్దరూ ఏడుస్తూ "నాన్నా! అమ్మ మీకు ఇష్టమైన "ముఖ్యమంత్రి" సీరియల్‌ను చూడనివ్వడంలేదు" అంటారు. వెంటనే శేఖర్ రాధిక మీద కోప్పడడం, రాధిక తిరగబడడం, ఇద్దరూ తగవులాడడం - తరువాత వరుసగా జరిగే విషయాలు. ఈ సందిట్లో పిల్లలిద్దరూ వాళ్ల మానాన వాళ్లు టీవీ హాయిగా చూసుకుంటూ కూర్చుంటారు. అలాగే శేఖర్ ఏదన్నా పాఠం చదవమంటే తల్లి దగ్గరికి వెళ్లి మారాం చేసేవారు. ఇలా పిల్లలిద్దరూ ఇంటి దగ్గర చదవకుండా తప్పించుకుని పరీక్షల్లో కూడా పాసవకుండా తప్పించుకున్నారు.

"తల్లిగా పిల్లల బాధ్యత ఎక్కువ నీదేన"ని శేఖర్, "తండ్రి మాత్రం ఆఫీసుకు పోయి వస్తుంటే చాలా!" అని రాధిక ఒకరి మీదొకరు తప్పుతోసేసుకుంటారు. కానీ ఇద్దరూ కలిసి పిల్లలను బాగా చదివించే ప్రయత్నం చేయరు. అలా పిల్లలిద్దరూ అటల్లో, చదువులో వెనుకబడ్డారు. శేఖర్ టి.వి. సమస్యను తీర్చిన సమస్య శేఖర్ తల్లి పార్వతమ్మ నుండి వచ్చింది. పార్వతమ్మ సంవత్సరానికోసారి శేఖర్ ఇంటికి వస్తుంది. ఈసారీ అలానే వచ్చింది. రెండు మూడు రోజులు ఉండేసరికే ఆమెకు ఆ ఇంటి పరిస్థితి పూర్తిగా అర్థమయింది. అంతకు ముందు ఎప్పుడూ తనతో ఏవో కబుర్లు చెపుతూ కూర్చునే కోడలు ఇప్పుడు తనను అసలు పట్టించుకోకుండా ఎప్పుడూ టి.వి. కే అతుక్కుపోవడం పార్వతమ్మకు కోపం తెప్పించింది.

అంతకు ముందు పిల్లలిద్దరూ కథలు చెప్పమని ప్రాణాలు తీసేవారు. ఇప్పుడసలు తన వైపు కన్నెత్తి కూడా చూడకుండా టీవీని కళ్ళార్పకుండా చూడడం ఆమెకు ఆశ్చర్యమనిపించింది. వచ్చిన ప్రతిసారీ కనీసం నెలన్నా ఉండేది — ఈసారి వారం రోజుల్లోనే వెళ్ళిపోయింది పార్వతమ్మ. వెళ్ళే ముందు శేఖర్‌కు ఒక మాట చెప్పి వెళ్ళింది.

"ఒరేయ్ ? నువ్వు టి. వి. అమ్మేంత వరకూ ఈ అమ్మ మీ ఇంటికి రాదు. నువ్వు రమ్మని పిలవకు !" అని.

★ ★ ★

ఈ కథ విన్నాక లలితలో ఒక్కసారిగా నేనూహించనంత మార్పు వచ్చింది.

"ఇప్పుడు తెలిసొచ్చిందండీ... టి.వి. వల్ల అసలు నష్టం ! నాకు టి.వి. కన్నా మీరూ, పిల్లలే ముఖ్యం!" అంటూ నా ఒళ్ళో ఒరిగిపోయింది లలిత.

నేను ఆనందంతో గుండెల నిండుగా ఊపిరి పీల్చాను.

●

"నారాయణ అంకుల్! అందరు తల్లిదండ్రులు పిల్లల్ని ఆటల్లో ప్రోత్సహిస్తుంటే మా అమ్మా, నాన్న మాత్రం నా వీపు చీరేస్తున్నారు." ఏడుస్తూ చెప్పాడు పదేళ్ల పాపారావు.

చెప్పు! నీకు ఏ ఆట అంటే ఇష్టం? అమ్మా నాన్నలతో చెప్పి ఒప్పిస్తాను ఓదారుస్తూ అన్నాడు నారాయణ.

'పేకాట' చెప్పాడు పాపారావు.

— ఎస్. మురళీమోహన్,
నరసన్నపేట

